హైదరాబాదు ఎడిషన్

HYDERABAD

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

6-4-1975

THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

సంపుటం 62
సంచిక : 6
పుటలు : 6
వెల. 25 పైసలు

డీలర్లు కావలెను
N:P:K: కాంప్లెక్సు ఎరువులు
26:26:0 20:20:10 మరియు ఇతర గ్రేడులు.
డీలరుషిప్పులకు వెంటనే అప్లికేషన్లు కోరబడుచున్నవి.
వివరములకు : ఉత్పత్తిదారులు :
ది యానాం ఫెర్టిలైజర్స్ & కెమికల్స్
యానాం--533464 (వయా: కాకినాడ)

వీనస్ ఎలెక్ట్రిక్ వా
తక్కువ వ్యవధిలో వేడినీరు, మన్నిక ఎక్కు
25 నుండి 100 లీటర్ల కెపాసిటీలో
పద్మజా కమ్మర్షియల్ కార్పొ
(H. O.) అబ్బిపేట, విజయవాడ—1
(బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు

పన్నులఎగవేత నివారణకు తోడ్పాటు

ఛార్టర్డ్ అకౌంటెంట్లకు మంత్రి శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 5: పన్నుల ఎగవేత నివారించడంలో ఛార్టర్డ్ అకౌంటెంట్లు ప్రధానపాత్ర నిర్వహించాల్సి ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ పెంటకల బసిరెడ్డి నేడు ఇక్కడ కోరారు.

భారత ఛార్టర్ అకవుంటెంట్ల సంస్థ దక్షిణ ప్రాంతీయ మండలి రెండు రోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, వారు తమ బాధ్యతను సరిగా నిర్వర్తించలేదన్న సందేహాన్ని వెలిబుచ్చారు.

ఆడిటింగ్ చాలా నిక్కచ్చిగా జరగాల్సి ఉంటుంది. ఆడిటరు ఆ బాధ్యతను దేశభక్తితో, విశ్వాసపాత్రులుగా నిర్వహించాలి. అలాచేస్తే పన్నుల ఎగవేతను చాలవరకు నివారించవచ్చునని మంత్రి తెలియచేశారు.

ఉదాహరణకు పూర్తి పేరూలేని పారిశ్రామిక సంస్థలు ముడిసరుకుల కోటాలు తీసుకుంటూ ఉంటాయి. వీటి లెక్కలను కూడా తడిట్ చేయడం జరుగుతూ ఉంటుంది. ఆ సందర్భంలో వాటిలో జరిగే అక్రమాలు కనిపెట్టడం ఆడిటర్లకు ఏమంత కష్టంకాదు అని ఆయన చెప్పారు.

దేశం పేలుకోరి ఆలాంటి అక్రమాలను కనిపెట్టి, పన్నుల ఎగవేతను అరికట్టేందుకు ప్రభుత్వానికి ఆడిటర్లు తోడ్పడాలి. ఇప్పుడు అరికట్టారా ప్రధానమైన విషయం అన్నారాయన.

ఇలాంటి అక్రమ పద్ధతులు పారిశ్రామికోత్పత్తికి తోడ్పడవు. ఆర్థికాభివృద్ధి సాధ్యంకాదు అన్నారు శ్రీ బసిరెడ్డి.

పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే త్వరిత పారిశ్రామికాభివృద్ధి తప్ప మార్గం లేదు అని ఆయన అన్నారు. నిరుద్యోగులు, అందునా విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోవడం క్షేమకరంకాదు. అని ఆయన హెచ్చరించారు.

ఛార్టర్డ్ అకవుంటెంట్లు న్యాయవాదులతో సమంగా గౌరవనీయ హోదాగల వారు ఈ వృత్తిలోని సీనియర్లు జూనియర్లకు తమ అనుభవంలో కొంత పాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని మంత్రి సలహా ఇచ్చారు.

ఛార్టర్డ్ అకవుంటెంట్ల సంస్థ ఆంధ్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. కృష్ణన్ మాట్లాడుతూ, ఆడిటర్ల కార్యకలాపాలను విమర్శించడం మంచిదే. మన పనిని ఇతరులు ఒక కంటకనిపెడుతున్నారనడానికి ఇది తార్కాణం. సమాజ అవసరాలు తీర్చేందుకు మనం మరింత చురుకుగా పనిచేయాల్సి ఉంటుంది అన్నారు.

ఆడిటర్లను ఎంతగా విమర్శించినా, వారి సేవలు ప్రభుత్వానికి అవసరం అన్నది యథార్థం. వారి నైపుణ్యంలో, సామర్థ్యంలో, గౌరవంలో ప్రభుత్వానికి విశ్వాసం ఉన్నదనడంలో సందేహం లేదు. అని ఆయన అన్నారు.

ఈ సంస్థ హైదరాబాదు శాఖ అధ్యక్షులు శ్రీ వి. బసవరాజు సదస్యులకు స్వాగతం చెప్పగా సత్వర పారిశ్రామికాభివృద్ధి, స్వయం సమృద్ధి అనే ప్రభుత్వ విధానానికి ఈ వృత్తి నిపుణులు ఒక విధంగా కట్టుబడి కృషి చేయడం అవసరం అని అన్నారు.

ప్రభుత్వ ఆర్థికవిధానం మరింత గట్టిగా సమర్థించి ప్రత్యామ్నాయాలను సూచించేందుకు వీలుగా ఎలాంటి వృత్తి సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించి, వాటికి సౌకర్యాలు కలుగచేయాలని ఆయన కోరారు.

సాంఘికాభివృద్ధి దారిద్ర్యం భద్రత వంటి సాంఘిక సమస్యలను, వనరుల అభివృద్ధికి తగు సలహాలు సూచనలు ఆడిటర్లు చేయగలరని ఆయన తెలియచేశారు.

ఈ సంస్థ తరపున పరిశోధన కొనసాగించేందుకు స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి విరాళం ఇవ్వాలన్న అభ్యర్థనకు మంత్రి బసిరెడ్డి అంగీకారం తెలియచేశారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశం విజయవంతం కావాలని కోరుతూ సందేశాలు పంపారు.



ప్రపంచ తెలుగు మహాసభలకోసం లాల్‌బహదూర్ స్టేడియంలో నిర్మాణం అవుతున్న కాకతీయ నగరం.

జాతీయ చైనా అధ్యక్షుడు చియాంగ్ కైషేక్ మృతి

తైపే, ఏప్రిల్ 6: జాతీయ చైనా అధ్యక్షుడు చియాంగ్ కై—షేక్ గతరాత్రి మృతి చెందారు. 40వ శతాబ్దపు చైనా రాజకీయ జీవితంలో ప్రధానపాత్ర వహించిన శ్రీ చియాంగ్ విరళంగా వ్యాధిపీడితులు. ఆయన వయస్సు 87.

శ్రీ చియాంగ్ మరణాన్ని ఉప్పతస్థాయి ప్రభుత్వ అధికారి ఒకరు ప్రకటించారు.

అనేక సంవత్సరాలపాటు కమ్యూనిస్టు చైనా వాయకుడు మావోసేటుంగ్‌కు ప్రతిధ్వంద్విగా నిలచినవారు చియాంగ్. మరణం లోపు కమ్యూనిస్టు చైనా జాతీయ చైనా సంబంధాలలో మరింత మార్పు వచ్చే అవకాశమున్నది. కమ్యూనిస్టు చైనా ప్రాబల్య విస్తరణను నిరోధించే నిమిత్తం శ్రీ చియాంగ్‌కు, ఆయన జాతీయ చైనాకూ మద్దతు చేస్తూ, వచ్చిన అమెరికా ప్రభుత్వం బయోలజీ, డా. కిసింజర్‌పర్యటనలో కమ్యూనిస్టు చైనా యెడల ఒక విధమైన రాజీ ధోరణి అవలంబించింది. భద్రతామండలి శాశ్వత సభ్యత్వాన్ని అమెరికా పట్టుబడినా కోల్పోయిన శ్రీ చియాంగ్ యిచ్చినబిట్టరంతో జాతీయ చైనా యింతవరకూ స్వతంత్రంగా అలవెత్తుకొని నిలవ గలిగింది.

శ్రీ చియాంగ్ నిన్న మధ్యాహ్నం భారత కాలమానం ప్రకారం 2—30 గం.కు పరలోకంచారని ప్రభుత్వ సమాచారసంస్థ వెల్లడించింది.

1972లో ఆయనకు న్యుమోనియావ్యాధి వచ్చింది. అప్పటినుండీ ఆయన వ్యాధిపీడితులుగా వున్నారు. అందులో ఆయన తమ అధికార బాధ్యతలన్నీ ప్రధానమంత్రి తమ కుమారుడు చియాంగ్ చింగ్‌కువోకు అప్పగించారు.

శ్రీ చియాంగ్ శ్వాసకోశ వ్యాధితో మరణించారని ఎ.ఎఫ్. పి. వార్తాసంస్థ వెల్లడించింది.

మార్షల్ చియాంగ్‌కైషేక్ ద్వితీయ ప్రపంచ సంగ్రామపు అగ్రనాయకులు అయిదుగురిలో మిగిలిన ఏకైక వ్యక్తి.

1875 సంవత్సరంలో చియాంగ్ రాష్ట్రంలో జన్మించిన మార్షల్‌చియాంగ్, ఆధునిక చైనా నిర్మాత అయిన సన్‌యట్‌సేన్ శిష్యుడు, వారసుడు.

చైనా రాజకీయ జీవితంలో అర్ధశతాబ్దం పాటు ఆయన అవిచ్ఛిన్నంగా ప్రముఖపాత్ర నిర్వహించారు.

ఉస్మానియా లెక్చరర్ సస్పెన్షన్

హైదరాబాద్, ఏప్రిల్ 5 ఉస్మానియా శ్వవిద్యాలయం ఖందాలజీశాఖలో లెక్చరరు శ్రీ హనుమానులును, ఉపాధ్యక్షుడు శ్రీ జనార్దనరెడ్డి సస్పెండు చేశారు.

ఈ సస్పెన్షనుకు కారణాన్ని అధికార వర్గాలవారు ఇట్లా తెలిపారు: శ్రీ హనుమానులుని తాత్కాలికంగా ఆ శాఖ అధిపతిగా వేశారు. కొంతకాలం అయిన తర్వాత ఆవదవికి మరొకరిని నియమించారు. ఆయనకు చార్జీ అప్పగించటానికి శ్రీ హనుమానులు తిరస్కరించారు. పైగా పై అధికారులను ధిక్కరించి నియామకాలు అవీ చేయసాగారు.

రెవెన్యూబోర్డురద్దు: కైవార్ కమిషన్ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 6: రెవెన్యూ బోర్డును ఎప్పుడున్న రూపంలో రద్దుచేయటానికి ఆలోచిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని రూపొందించే విషయం పరిశీలించటానికై ఐ. సి. ఎస్ అధికారి శ్రీ ఎస్. ఆర్. కైవార్‌ను ఏకసభ్య సంఘంగా నియమించింది.

ఈ విషయానికి సంబంధించిన సమస్త విషయాలను పరిశీలించి వీలైనంత త్వరలో నివేదికను సమర్పించవలసిందని ప్రభుత్వం శ్రీ కైవార్‌ను కోరింది.

రెవెన్యూ బోర్డును రద్దు చేయటంవల్ల చట్టపరంగానూ, పరిపాలన దృష్ట్యానూ, ఆర్థికంగానూ ఉత్పన్నం కాగల పరిణామాలన్నిటినీ పరిశీలించవలసిందనీ, రెవెన్యూ బోర్డు ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాల నిర్వహణకూ ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు సూచించవలసిందనీ, ఈ వ్యవహారంలో తలఎత్తే మిగిలిన విషయాలను పరిశీలించి తగు సలహాలు అందచేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కైవార్ కమిషన్‌ను కోరింది.

కైవార్ కమిషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోని రెవెన్యూ బోర్డు కార్యాలయంలోనే కొంతకాలం పనిచేయగలదు. కైవార్ కమిషన్ యొక్క కార్యనిర్వాహణ నిర్ణయించుకోవటానికి అవసరమైతే రాష్ట్ర వ్యాప్తమైన పర్యటనలు సూచనకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

మద్రాసులో పట్టపగలు ముసుగుదొంగలచే బాంకి దోపిడీ

ఫోర్డ్ సభవద్ద ప్రేలుడు

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 5: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోరు యిక్కడ ఒక హోటలులో ఏర్పాటు చేసిన సభలో గత రాత్రి ప్రసంగిస్తుండగా ఆ హోటల్‌కు 300 మీటర్ల దూరంలోనే బాంబు పేలింది. ఈ ప్రేలుడులో ఎవరూ గాయపడలేదు.

కాలిఫోర్నియా స్టాండర్డు ఆయిల్ కార్యాలయంలోని ఆడవాళ్ల విశ్రాంతి గదిలో యీ ప్రేలుడు సంభవించింది. పరిశీలనగా 21 అంతస్థుల భవనంలోని వాటర్ పైపులు, స్టీమ్ పైపు, రైటు ఎగ్జిక్యూటివ్ డెప్యుటీ సి. యీ. ఓ. శ్రీ ఫోర్డ్ ప్రసంగించిన కొద్దికాలానికి ఈ ప్రేలుడు సంభవించింది. ప్రేలుడు సంభవించటానికి అరగంట ముందుగా, అంటే రాత్రి 9 గం. ప్రాంతంలో ఒక స్త్రీ పోలీసులకు ఫోను చేసి ఫలానా చోట బాంబు పేలుతుందని తెలియచేసింది. సమాచారం అందిన పోలీసులు దిగువ అంతస్థులు సోదా చేస్తుండగా ప్రేలుడు సంభవించింది.

పోలీసులకు ఫోను చేసిన మహిళ తాను ఎర్ర గెరిల్లా కుటుంబానికి చెందిన వ్యక్తినని చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. గతవారం శాన్‌జోస్ విద్యుత్ కేంద్రంలో సంభవించిన ప్రేలుడుకు తామే కారణమని ఎర్ర గెరిల్లాలు ప్రకటించి ఉన్నారు.

మద్రాసు, ఏప్రిల్ 5: తిరువాన్మియూరులోని స్టేట్ బ్యాంకిని నిన్న మధ్యాహ్నం నలుగురు ముసుగు దొంగలు దోచుకున్నారు.

ఈ దొంగలు ఆయుధాలతో బ్యాంకిపై దాడిచేసి 36,000 రూపాయలు పుచ్చుకుని పారిపోయారని సమాచారం.

తిరువాన్‌మియూరు మద్రాసు పరిసరాల్లో వున్న నివాస ప్రాంతం.

ఈ దొంగలు 25—30 ఏళ్ళ వయసు మధ్యవారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. వీరు రివాల్వర్లు, కత్తులు పుచ్చుకుని బ్యాంకులో దూసుకెళ్లారు. బ్యాంకు సిబ్బందికి వాటిని చూపి బెదరించి వారందరినీ మరుగుదొడ్డిలోకి నడిపించారు. ఆ తరువాత డబ్బు తీసుకుని ఉడాయించారు.

ఈ సంఘటన జరగగానే పోలీసులుమోటు కుక్కలను అక్కడికి తీసుకువెళ్లి వాసన చూపించారు.

దొంగలు బాంకిలోకి వస్తూనే టెలిఫోను తీగలు కత్తిరించారు. ఆ తరువాత సిబ్బందికి పిస్తోళ్లు చూపించి మరుగుదొడ్లోకి నడిపించారు. ఆయుధాలను చూసి భయపడిపోయిన బ్యాంకు సిబ్బంది మరుగుదొడ్లోకి పంపిన వారి తలుపులాక్కుని లోపల గొళ్లెం పెట్టేసుకున్నారు. ఆ తరువాత సేఫ్ తెరవటానికి ప్రయత్నించారుగాని కాపిలట్‌వద్ద తాళం చెవులు లిస్తేనేకదా తెరవటానికి వీలవుతుంది. కాపిలట్ కూడా మిగిలిన సిబ్బందితోపాటు మరుగుదొడ్డిలో వుండిపోయాడు. ఆ సేఫ్‌లో రు 2. లక్షలు వుంది.

బ్యాంకు సిబ్బందిచేసిన కేకలు విని చుట్టుపక్క జనం పరిగెట్టుకు వచ్చారుగాని ఆ పాటికే దొంగలు లభ్యమైనారు. దొంగలు తమిళం మాట్లాడారని బ్యాంకు ఉద్యోగి ఒకరు చెప్పారు. ఈ దొంగలలో ఒకడు పొడవుడిగా పరుగెత్తడంలో పది రూపాయల నోట్ల కట్ట నొకదానిని జారవిడిచాడట.

అన్నాడి.ఎం.కె.లో విశ్వనాథన్ ప్రవేశం

వెల్లూరు, ఏప్రిల్ 6: మొన్న గురువారం నాడు డి. ఎం. కె. నుంచి రాజీనామా చేసిన పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. విశ్వనాథన్ అన్నా డి. ఎం. కె. లో చేరినట్లు ప్రకటించారు.

అన్నా డి.ఎం. కె. వ్యవస్థాపకుడు శ్రీఎం.జి. రామచంద్రన్‌తో కలిసి ఆయన రాత్రి రాణిపేటలో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగించారు.

గాంధి ఆస్పత్రిలో రోగుల అవస్థ

హైదరాబాద్, ఏప్రిల్ 5: స్థానికగాంధి ఆస్పత్రిలోని లోగుల పరిస్థితి దారుణమైనదనీ కనీసపు సిబ్బందికి తృణమో ఫణమో ముట్టజెప్పితేకాని పనులుకావు. రోగి మరుగుదొడ్డికి వెళ్లాలన్నా, పుండ్లకు మందువేయించుకోవాలన్నా, సిబ్బందికి రూపాయి ముడుపు చెల్లించుకోవలసిన పరిస్థితిందని, తెలంగాణా బంధిత వర్గాల సంఘం ఆస్పత్రి సూపరింటెండెంట్ సమర్పించిన వినతి పత్రంలో తెలియజేసుకున్నారు.

ఆర్థిక సమస్యలు: ప్రధాని ధీమా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఎదురైన సమస్యలను దేశం ధీరంగా ధీమాతో ఎదుర్కొన్నదని ఆయనమంగళవారం ఆర్థిక సమస్యలను కూడా త్వరలో అదే ధీమాతో ఎదుర్కొంటున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు సమర్థించిన సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

గడచిన రెండు సంవత్సరాలలోనూ ఆర్థిక స్థితి ఏమీ బాగులేదని, ద్రవ్యోల్బణం పెద్ద సమస్య అయి కూచున్నదని అని ఈ ప్రధాని చెప్పారు. అలాగే భారతదేశం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోగలదా అనే సందేహాన్ని కూడా పలువురు వ్యక్తపరచేవారని భారతదేశం ఈ సమస్యలన్నింటినీ అధిగమించి ఎదుర్కొన్నదని అనీ అన్నారు. అలాగే ఆర్థిక సమస్యలను కూడా దేశం ఎదుర్కొంటున్నదన్నారు.

ప్రపంచ కప్ హాకీ విజేతలకు ఘనసన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 5: గతమాసం కౌలాలంపూర్‌లో జరిగిన ప్రపంచ కప్ హాకీ పోటీల్లో భారత్ విజయం సాధించడానికి తోడ్పడిన రైల్వేలకు చెందిన ఐదుగురు హాకీ వీరులు నేడిక్కడ బేగంపేటలో ఘనంగా సన్మానించబడ్డారు.

ఇక్కడి పోలీస్ స్టేడియంలో దక్షిణ మధ్య రైల్వేవారు నిర్వహిస్తున్న అంతర రైల్వే హాకీ టోర్నమెంటులో పాల్గొనడానికి ఈ ఆటగాళ్లు వచ్చిన సందర్భంలో ఈ సన్మానం ఏర్పాటు చేయబడింది. హరీందర్‌సింగ్, ఫిలిప్స్, మన్జిత్‌సింగ్, మైకేల్‌కిండో, గోల్‌కీపర్ అశోక్ దివాన్‌లను రైల్వే అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. జోరీ అభినందిస్తూ ఒక్కొక్కరికీ రు. 3,000 నగదు, ఉద్యోగాల్లో పై తరగతికి ప్రమోషను చేస్తూ ఆర్డర్లూ జారీకారించారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రాజన్ అభ్యర్థితులకూ, ఆట గాళ్లకూ స్వాగతం పలికారు.

స్టోర్స్ అధికారి అపారసంపద

అవినీతి నిరోధకశాఖ సోదాలో వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 5:— ఆంధ్రప్రదేశ్ పాట్నపుస్తకాల ప్రెస్‌లో, అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్ ఇంటిని, నగరంలోని అతని ఇద్దరు సోదరుల ఇళ్ళను, చిత్తూరులోని అతని మామగారి నివాసాన్ని, అవినీతి నిరోధకశాఖ అధికారులు గత ఏడాది సోదా చేయగా, సుమారు రూ. 1.5 లక్షల ధనం, నూరు తులాల బంగారు ఆభరణాలు పట్టుపడ్డాయి.

రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ డైరెక్టరు శ్రీ కె. రామచంద్రారెడ్డి నేడిక్కడ ఎ.ఎస్.ఎస్ విలేకరితో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు.

అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్, అతని బంధువుల ఇళ్ల సోదాలో లక్షల రూపాయల బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్టు, రూ. 34 వేల సేవింగ్స్ డిపాజిట్టు, 27 వేల రూపాయలకు ప్రామిసరీ నోట్లు పట్టుబడినవని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

ఆ ఉద్యోగి ఇక్కడి విజయనగర్ కాలనీలో లక్ష రూపాయలు విలువగల నాలుగంతస్థుల భవంతి కూడా కట్టినట్లు శ్రీ రామచంద్రారెడ్డి తెల్పారు.

1974 లో ఇద్దరు ఐ. ఎ. ఎస్. అధికారులపై ఆరోపణలను విచారించడానికి ప్రభుత్వం ఒక సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారిని నియమించినట్లు తెల్పారు. ఆరోపణలు వచ్చిన ఆ ఇద్దరు ఐ. ఎ. ఎస్. అధికారులలో ఒకరు రాష్ట్ర లఘు పారిశ్రామికాభివృద్ధి సంస్థ మాజీ మానేజింగ్ డైరెక్టర్. ఒకరు మాజీ అసిస్టెంట్ కలెక్టర్. ఈయన ఇప్పుడు కలెక్టర్‌గా వున్నారు. వీరిద్దరు కేసులను గూర్చి అవినీతి నిరోధకశాఖ దర్యాప్తు చేసిందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు

ఇంతవరకు ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలన్నీ దర్యాప్తు చేస్తున్న తమ సంస్థ, ఇప్పుడు అధికారులకు అంటం యివ్వజూపే ప్రైవేట్ వ్యక్తులపై చర్య తీసుకునే కార్యక్రమం ప్రారంభించినట్లు శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.



అర్థికశాఖ సోదాలో పట్టుబడిన ఆస్తులు

నేటి రాత్రి 9-30 గంటలకు వివిధ భారతి హైదరాబాద్, విజయవాడ కేంద్రములలో పై చిత్రంపై శ్రీమతి జమున వ్యాఖ్యానంలో ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

విశాఖపట్నం ఉక్కుఫాక్టరీపై ఢిల్లీవర్గాలలో తీవ్రసందేహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: విశాఖపట్నం ఉక్కు కర్మాగారం గురించిన పని ఐదవ ప్రణాళికా కాలంలో ప్రారంభ మవుతుందా? అటే విషయమై తీవ్రమయిన సందేహాలు ఇక్కడి అభిజ్ఞ వర్గాలలో వ్యక్తమవుతున్నది.

ముసాయిదా ప్రణాళికలో రు. 270 కోట్లు విశాఖ— విజయనగరం ఉక్కు కర్మాగారాలకు కేటాయించబడింది. ఐదవ ప్రణాళికలో ఈ రెండింటి నిర్మాణం లాలూకా పనుల అభివృద్ధి గురించి కూడా ప్రస్తావించబడింది. అయినా అన్ని విషయాలు తెలిసినవారు విశాఖ ఉక్కు కర్మాగారం పనులు ముందుకు ఎప్పటికో వాయిదా పడినట్లు వారు అంటున్నారు. విశాఖ కర్మాగారం పట్ల ఉక్కుశాఖ నిపుణులు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

పైగా ప్రభుత్వం కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు. 90 లక్షలు మాత్రం కేటాయించింది. ప్రాజెక్టు నిర్దేశిత విధంగా తయారుచేసి ఇప్పేపని కూడా సాగుతున్నట్లు తోచదు. ఒకవేళ ఆ పని ప్రారంభమయినా ముగిసే సరికి రెండేళ్ల పట్ట పడ్డు.

విజయనగరం, విశాఖఉక్కు కర్మాగారాలు రెంటి పనులు ఒకేకాలంలో ప్రారంభించడం సాధ్యం కాదని ఉక్కుశాఖలో భావిస్తున్నారు. విశాఖకర్మాగారం తయారుచేసే సామగ్రికి దేశంలో 1985 -86 వరకు కొరతవుండదు. విజయనగరం కర్మాగారం తయారు చేసే సామగ్రి 1978 -79 నుంచే కొరతగా వుండవచ్చు. అందువలన దానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు తెలుస్తోంది.

1965 లో శ్రీ సంజీవరెడ్డి ఈ శాఖ మంత్రిగావుండినాకూడా ప్రభుత్వంచే ఆమోదింపబడలేదు. దానితో ఉద్యమం ప్రారంభమై అనేకమందిని బలిగొనడం జరిగింది. చివరకు మధ్యంతర ఎన్నికలు ప్రారంభమయేముందు శ్రీమతి గాంధివిశాఖ వచ్చి ఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన గావించారు. 1978 -79 నాటికిప్రాజెక్టు కార్యరూపం దాల్చడం పూర్తి కాగలదనుకున్నారు. కాని గత నాలుగేండ్లలో స్థలం స్వాధీనం మాత్రం పూర్తయింది. సాంకేతిక ఆర్థిక సమ్మత గురించి నివేదిక సిద్ధంచేయబడింది. 20 లక్షల టన్నుల కెపాసిటీ వుండాలని నిర్ణయించారు. కాని సలహాదారులు దాని వలన చాలా నష్టాలు రాగలవని భావించారు ఆ పిదప మళ్లీ లెక్కల వివరాలసేకరణ జరిగి 30 లక్షల ఇన్‌గాట్ టన్నులు ప్రాతిపదికగా నిశ్చయించారు. లాభాలు కూడా దానివల్ల రాగలవని భావించారు. మొత్తంతం కర్మాగార నిర్మాణానికి అయ్యే పెట్టుబడి ఖర్చు రు.850 కోట్లు అని లెక్కచేశారు. ఇప్పుడు సవరణ అంచనాలు ప్రకారం రు. 1500 కోట్లు దాకా లెక్కచేస్తున్నారు. అది కూడా ఐదవ ప్రణాళికలో పని ప్రారంభిస్తేనే! ప్రాజెక్టు నిర్దేశిత సిద్ధం కాగలదని చర్యలు గైకొనబడగలవని 1973 ప్రారంభం నుంచేకేంద్రం హామీనిస్తూ వచ్చింది.

2 వేలమంది ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు రాని స్థితి

హైదరాబాదు, ఏప్రిల్ 5: ఉద్యోగాలు పునరుద్ధరణ జరగని కారణంవల్ల, రాష్ట్రంలో రెండువేలమంది ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు అందడంలేదని, శాసనమండలి సభ్యులు శ్రీ కె. కోటీశ్వరరావు, శ్రీ పి. భుజంగరావు నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటనకో తెలియజేశారు.

ఈ ఉపాధ్యాయులు వివిధ యాజమాన్యాల కింద పని చేస్తున్నారని. ఇందులో 1800 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, 154 మంది ఆయు.టి.ఆయు. సిబ్బంది, 10 మంది వ్యవసాయ ఉపాధ్యాయులు 14 మంది డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, వారి సిబ్బందినీ, ఆ సంయుక్త ప్రకటనలో వివరించారు.

ప్రతి మూడు నెలలకు వీరి ఉద్యోగాలను పునరుద్ధరించడంకంటె, శాశ్వత ప్రాతిపదికపై వానిని నియమించాలని, శాసనమండలి సభ్యులో విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 5: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 11 లక్షల ఢిల్లీ నుంచి ఇక్కడికి వస్తారు. 12వ తారీఖు తరిగి ఇక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరుతారు. ఇక్కడ ఆయన రాజభవనం లోని గృహంలో బస చేస్తారు.

శుభవార్త! 16

కళా ప్రకాశం జిల్లా పరిషత్ హాలులో 8-4-75 నుండి గొప్పఇంద్రజాలప్రదర్శనం

ఇంద్రజాల మోహన మాయామందిర్

Prof. డి. యం. గాస్

ప్రెసిడెంట్, భారత్ మ్యాజిక్ అసోసియేషన్

టిక్కెట్లు : 10/- 5/- 2/-

వీరలో అనంతపూరు, ఆదోని, మహబూబ్‌నగర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అనిమల్ హజ్‌బెండరీ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించబడిన ప్రకారము 1975—76 సం.లకు రీజనల్ పౌల్ట్రీ ఫామ్స్ స్టేషన్ అండ్ రిసర్చి ఫారము లాం, గుంటూరు, కేటిల్ బ్రీడింగ్ ఫారము నకిరికల్లు, గుంటూరు -జిల్లా వారికి ఫీడ్ ఇంగ్రీడియంట్లు, నప్పలు చేయుటకుగాను, సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	ఇన్‌స్టిట్యూషన్ పేరు.	ఫీడ్ ఇంగ్రీడియంట్ పేరు.	1975.76కు కావలసినవి సుమారుగా
1.	రీజనల్ పౌల్ట్రీ డిమాన్‌స్ట్రేషన్ అండ్ రిసర్చి ఫారము లాం, గుంటూరు -2.		కేజీలు.
		జొన్న	55000
		వేరుశనగ గానుగపిండి	25000
		పప్పుల గానుగపిండి:	15000
		సోల్‌వెడ్ పిండి:	5000
		తవుడు:	65000
		ఫిష్‌మీల్ లేక పూర్తి చేపలు:	8500
		వరిగడ్డి:	12000
2.	కాటిల్ బ్రీడింగ్ ఫారము, నకరికల్లు, గుంటూరు జిల్లా.	వేరుశనగపిండి:	25000
		జొన్నలు:	40000
		తవుడు:	25000
		ఉప్పు:	1000

ఈ టెండరుఫారములు పౌల్ట్రీఆఫీసరు, రీజనల్ పౌల్ట్రీ డిమాన్‌స్ట్రేషన్ అండ్ రిసర్చి ఫారం, లాం, ఏ ఆర్ ఎస్ పి ఒ, గుంటూరు—522002, వారినుండి పెట్టు ఒకటికి రు.5 -20(అమ్మకపు పన్నుతోసహా చేరి) ఎం. ఒ. ద్వారా లేక లోకరూపంగా స్వయంగాచెల్లించి 5 -4 -1975 నుండి 14 -4 -1975 వరకు పొందవచ్చును. నీల్డ టెండర్లు తేదీ 15—4—1975 నాడు సా. 3 గంటలవరకు అందుకొనబడి, అదే దినమున సా. 4 గంటలకు టెండరర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును. టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు.

జి. నరసింహారెడ్డి,
ఏ-సి. పౌల్ట్రీ ఆఫీసరు,
రీజనల్ పౌల్ట్రీ డిమాన్‌స్ట్రేషన్,
అండ్ రిసర్చి ఫారం, లాం,
గుంటూరు—2. 522002

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. DS-W-BZA-7-75

ఈ క్రింద వివరించిన పనులకు తేదీ 30—4—75 సాయంత్రం 3 గంటలవరకు ఈ క్రింది సంతకముదారునివే విడివిడిగా సీలువేసిన టెండర్లు (పబ్లిక్) కోరబడుచున్నది.

టెండరు నెంబరు	పని వివరము	సుమారు పరిమాణం	సుమారు విలువ	ఇ. ఎం. డిపాజిటు
442.	ఎన్ డి డి —బి.విఆర్ ఎం సెక్షన్ మీద విజయవాడ వద్దగల డిపోయందు 40 మి. మి. గేజి గట్టి మరియు మన్నికగల రాతి కంకర నప్పలు చేయుట మరియు పేర్చి పెట్టుట మరియు దానిని బి. టి ద్వారా రైలు కెక్కించి పంపుట.	రూ. 4000	రూ 172000	రూ. 4300
443.	ఏ కే విడి —బి విఆర్ ఎం సెక్షన్ మీద ఆకివీడు వద్ద గల డిపోయందు 40ఎం. ఎం. గేజి గట్టి మరియు మన్నికగల రాతి కంకరనప్పలు చేయుట మరియు పేర్చుట మరియు దానిని బి. టి. ద్వారా రైలు కెక్కించి రవాణా చేయుట.	7000	370000	9250
444.	జి డి వి -కే కే ఎల్ ఆర్ సెక్షన్ మీద మందపల్లి వద్ద గల డిపో యందు 40 ఎం.ఎం. గేజి గట్టి మరియు మన్నిక గల రాతి కంకర నప్పలు చేయుటమరియు పేర్చుట మరియు దానిని బి టి ద్వారా రైలు కెక్కించి రవాణా చేయుట.	4000	212000	5300
445.	బి జడ్ ఏ —ఎం. టి. ఎం. సెక్షన్ నందు నిడమామారు వద్ద గల డిపోయందు 40 ఎం. ఎం. గేజి గట్టి మరియు మన్నిక గల రాతి కంకర నప్పలు చేయుట మరియు పేర్చిపెట్టుట మరియు దానిని బి టి ద్వారా రైలు కెక్కించి పంపుట.	7200	190000	4750

(4 అయిటములు మాత్రము)

నిర్ణీత ఫారములో గల టెండరు ఫారములు, పొందగోరు వారు వానిని డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు బ్రాంచి) ఎస్. సి. రైల్వే, విజయవాడ వారి ఆఫీసునుండి ఒక్కొక్క ఫారమునకు రు. 10 (స్వయముగా పొందిన యెడల) లేక పోస్టు ద్వారా పంపగోరినయెడల రు. 12 లోపముగా చెల్లించి పొందవలెను. టెండరు ఫారముల ఖరీదు తిరుగు జమరాదు. ఈ టెండరు ఫారముల ఖరీదును డివిజనల్ క్యాషియర్ (సే) ఎస్. సి. రైల్వే, విజయవాడ లేక చీఫ్ క్యాషియర్ సికింద్రాబాద్ లేక ఎస్. సి. రైల్వేమీది యే స్టేషన్ జూనియరునకు గాని చెల్లించి, అందుకై పొందిన రశీదును టెండరు ఫారములు కోరు అభ్యర్థనతో జతపర్చి పంపవలెను. మరియు టెండరుసదరు దరఖాస్తునందు తన అడ్రసును స్పష్టముగాను పూర్తిగాను వ్రాయవలెను.

1. టెండరు ఫారముల జారీకి కడపటి దినము
   స్వయముగా పొందుటకు. 28 -4 -75
   పోను ద్వారా పొందుటకు 28 -4 -75
2. ఇ ఎం డిపాజిట్ పొందుటకు కడపటి తేదీ 29—4 -75
3. టెండర్లు దాఖలునకు ఆఖరు తేదీ. 15.00గం. 30—4—75
4. టెండర్లు తెరువబడుటకు కాలము, తేదీ. 15.30గం. 30 -4 -75

డివిజనల్ సూపరింటెండెంట్

వర్క్సు బ్రాంచి - 75 -76. విజయవాడ.

PUB 2-75-76

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా అందరకు తెలియు జేయునది యేమనగా గుంటూరు జిల్లా పత్తెపనల్లిలో గల "శ్రీ శ్రీనివాసమహాల్" సినిమాహాల్ థియేటర్ భాగస్వాములలో ఒకరైన శ్రీ కామన వెంకటేశ్వర్లుగారు, S/O రంగయ్య 1975 సంవత్సరము జనవరి నెల మొదటి వారములో ఆకస్మికముగా మరణించుటచే వారి తాలూకు వారి తల్లిగారైన కామన అంబోజమ్మగారు గాక యితరులు తెలిసైనా హిందూ సక్సెషన్ యాక్టు దాఖలా వారసులు ఉన్న యెడల వారు వారి తాలూకు ధృవీకరింపబడు కాగితములతో వారు స్వయముగా గాని, లేక అథరైజ్డ్ ఏజంట్సు ద్వారాగానీ యీ పబ్లిక్ నోటీసు వెలువడిన నెల రోజులలోగా ఈ క్రింది సంతకముచేసిన వారికి తెలియపర్చవలెను. అలా తెలియపర్చనిచో వారి తల్లివైన అంబోజమ్మగారు మినహా మరి ఎవరు శ్రీకామన వెంకటేశ్వర్లుగారికి వారసులులేనట్లుగా భావించి సదరు విధముగా తీర్మానముచేసుకొని మాక్లయింటు పరం భాగస్తులు భవిష్యత్ కార్యక్రమమును నిర్వహించుకొన గలరని యిందు మూలముగా అందరకు తెలియజేయడమైనది.

(సం.) సాధుసాంబమూర్తి, అడ్వకేటు.
M.A , B.Ed, LL.B.
కత్తెపనల్లి, తేది31—3—75.

సినిమా థియేటర్ అమ్మకము

ప్రసాద్ పిక్చర్ ప్యాలెస్, సినిమా థియేటరు అమ్మబడును. ఈ థియేటరు పశ్చిమ గోదావరి జిల్లా, పక్కిలంక యందు గలదు. సి. సెటందు ఆర్ సి ఏ (రాయల్ డబుల్ ప్రొజక్టర్సు) ఆర్‌సిఏ సౌండ్ సిస్టములతో దిట్టముగా కట్టబడిన పర్మనెంటు థియేటరు. దీని వైశాల్యము ఒకటిన్నర ఎకరములు. వివరములకు : బాక్సు నెంబరు 126, C/o ఆంధ్రపత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాద్—29.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రక్త చందనము వేలము నోటీసు

కడపజిల్లా రాజంపేటలోయుండు రక్త చందనము డిపోలోవున్న రక్త చందనము కలపను రాజంపేట డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారిచే 19—4—75 వ తేది శనివారము, ఉదయము 11 గంటలకు రక్త చందనం డిపో ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును. పూర్తి వివరములు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారినుండిగాని లేక రాజంపేట పోలీసు రేంజి ఆఫీసరు వారినుండిగాని పొందవచ్చును.

వివరములు

1. క్వాలిటి A1&A2	మజూరు	2—126	టన్నులు
2. క్వాలిటి B1&B2	,,	4—543	,,
3. క్వాలిటి C1& C2	,,	3—430	,,
4. క్వాలిటి D1&D4	,,	7—430	,,
5. రిజెక్టెడ్	,,	6—871	,,
6. డస్టు పొడరు	,,	0—792	,,
7. చిప్పు	,,	3—761	,,
8. పాప్ అండ్ పీసులు	,,	3—099	,,
9. పౌడర్ చిప్పు	,,	0 -749	,,

(సం) సిహెచ్. లక్ష్మిపతి.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
రాజంపేట.

తేది: 25 -3 -75.
స్థలము: రాజంపేట.
DIPR&T No. 454-Advt-75

మాచర్ల గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు Roc No. 175/75 - A2

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా మాచర్ల గ్రామ పంచాయితీకి యీ దిగువ షెడ్యూలు దాఖలా అయిటముల పనులు మరియు వస్తువులు నప్పలు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు 11—4—75 వ తేది శుక్రవారం సాయంత్రము గం. 4.00 లకు పంచాయితీ ఆఫీసు వద్ద ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే గాని, లేదా వారి అధికారము పొందిన వారిచే గాని తీసికొనబడును. మరియు అదే రోజు సాయంత్రము గం.4.30 లకు హాజరైన టెండరుదార్లు లేదా వారి ఏజెంట్ల సమక్షములో అన్ని టెండర్లు పరిశీలింపబడును.

ప్రతి టెండరుదారు షెడ్యూలులోని అయిటముల కెదురుగా చూపిన ధరావత్తు చెల్లించి మాత్రమే టెండరు దాఖలు చేసికొనవలెను.

షెడ్యూలు 1.

వ. నెం.	పనుల వివరములు	ఎస్టిమేటు	ధరావత్తు
1.	పైచేను రోడ్డు వద్ద నుండి రామాటాకీసు వరకు గల రోడ్డుకు తారు వేయుట	రు. పై 4500—00	రు. పై 225—00
2.	గడియార స్తంభము వద్దనుండి పింపాటి రాములు యింటి వరకు గల రోడ్డుకు తారు వేయుట.	4270—00	215—00
3.	2—వ బ్లాకులో అప్పిచెట్టు వద్దనుండి పోతిరమ్మ గుడివరకు గల రోడ్డుకు తారు వేయుట.	4770—00	240—00
4.	11— వ బ్లాకులో శ్రీ ధర సత్యనారాయణ యింటి వద్దనుండి మాంసం మార్కెటు వరకు గల రోడ్డుకు తారు వేయుట.	4050—00	205—00
5.	2— వ బ్లాకులో పోతిరమ్మ గుడి వద్దనుండి చెన్నకేశవస్వామి గుడి వరకు గల రోడ్డుకు తారు వేయుట.	5000—00	250—00
6.	క్రైస్తవ పాలెం (12—వ బ్లాకు)లో బావి త్రవ్వించుట.	4500—00	225—00
7.	14 వ బ్లాకులో అచ్చిరెడ్డిగారి స్థలములో బావి త్రవ్వించుట.	4000—00	200—00
8.	13— వ బ్లాకులో పుల్లారెడ్డి యింటి వెనుక నుండి పిచ్చమాంబి యింటివరకు రోడ్డువేయుట.	1000—00	50—00
9.	గన్ను హావునుకు, పంచాయితీ స్టోర్ క్వార్టర్సుకు వెల్ల వేయించుట.	2000—00	100—00

షెడ్యూలు 2.

1. 1975—76 సం. మునకు ఎలక్ట్రికల్ సామానులు సప్లయి చేయుట. . . .	ధరావత్తు	200—00
2. పిల్లల పార్కులోని ఆటవస్తువులు రిపేరు చేసిబిగించుట (రీ టెండరు)	ధరావత్తు	25—00

రిపేరు చేయవలసిన సామానులు ఆఫీసు వేళల యందు వచ్చి చూచుకొనవచ్చును.

టెండరు షరతులు మరియు తదితర వివరములు ఆఫీసు పని చేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

(సం) కె. వి. రామయ్య,
స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయితీ, మాచర్ల.

వధువు కావలెను

తొగట వీరక్షత్రియ కులము (వీరభద్ర పల్లా) 430 జీతం, 28 వయస్సుగల గ్రాడ్యుయేట్ యువకునకు చదువు అందం గల అదే కులపు అమ్మాయి కావలెను. వివరాలకు వ్రాయండి: పి. బాలకృష్ణ, 3—2—96, నింబోలిడ్డ, కాచీగూడ, హైదరాబాదు -27.

హోమియోపతి

హోమియోపతి వైద్యవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, (సెకండ్ ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు—60002.

పేరు మార్పు

శ్రీ పి. శేషయ్య గారి కుమారుడు, 25 సం.ల వయస్సు, H. నెం. 29—28 -74 సీతారామపురం, విజయవాడ టౌన్, సూర్యరావుపేట, పోలీస్ స్టేషన్ నెం. 4, విజయవాడ తాలూకా, కృష్ణాజిల్లాయందు కాపురం వుంటున్న పెనుమర్తి అప్పారావు అను నేను నా ప్రస్తుతపు పేరును ఇకనుండట "పెనుమర్తి భానుప్రసాద్" అని మార్చుకొను చున్నానని యీవిషయమందరికి తెలియ జేయడమైనది. పి. అప్పారావు,

కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతంను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మ్యాన్‌పెండర్లు కావలెను,

ఉరు	జిల్లా
కొండాపురం	కడప
నిజామ్‌సాగర్	నిజామాబాద్
కాల్వకుర్తి	మహబూబ్‌నగర్

మేనేజరు,
ఆంధ్రపత్రిక,
హైదరాబాదు.

అమ్మబడును

అన్ని రకములైన మరియు సైజులలో నట్బోల్టు, ప్రింటింగ్‌లైన్, సామిల్లుల యంత్రములు లభించును. వెంటనే సరఫరా యివ్వబడును. వాయిదాల కొరకుగా సదుపాయ కూడా గలదు. MODI, 28-E, Post Office Road, Madras-1.

పాస్ నెం. 3531

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ

టెండరు నోటీసు

"1975—76వ సంవత్సరము 6నెలలకు (1. 5. 75 నుంచి 31—10—75 వరకు) దిగువ పశువులు కళ్ళ ఆహారము కాటిల్ కండ్రైరీఫారం కాకినాడ స్టోర్స్ మార్కెటింగ్ సెంటర్4 కాకినాడ సెంట్రల్ డ్రైజ్ సెపుల్ అక్షను సెంటర్ రాజానగరము మరియు స్కూలు అప్ యనిమల్ రీ ప్రొడక్షను మండపేటలకు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు సూపరింటెండెంట్ కాటిల్ కండ్రైరీ ఫారము, కాకినాడ వారిచే కోరబడుచున్నవి.

కావలసిన పశువుల ఆహారము.

1. వేరుశనగ పిండి.
2. మొక్కజొన్న.
3. పచ్చ లేక తెల్లజొన్నలు.
4. చేపలపొడి.
5. వరి తవుడు.
6. డిఆయిల్డ్ రైస్‌బ్రాన్.
7. ఉప్పు.
8. వరి గడ్డి.
9. టూపిడూకో పేస్టు.

టెండరు ఫారములు, షెడ్యూళ్ళు, మరియు నిబంధనలు రు. 5—20లు చెల్లించి సూపరింటెండెంట్, కాటిల్ కండ్రైరీ ఫారము, కాకినాడ వారినుండి కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా పొందవచ్చును. సీలు వేసిన టెండర్లు 25—4—1975 తేదీ సా: 4.00 గంటల వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు సాయంత్రం. 4. 15లకు తెరువబడును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు సీలు లేనివి, టెండర్లు పంపు కవరుపై 1975—76 సంవత్సరము 6 నెలలకు పశువులు, కోళ్ళు, ఆహారము సప్లయి చేయుటకు టెండర్లు అని వ్రాయాలి.

(సం) యస్. వెంకటయ్య
సూపరింటెండెంట్.
కాటిల్‌కండ్రైరీ ఫారము, కాకినాడ.

విజయవాడ మునిసిపాలిటి

ప్రకటన

RCG. 5-13727/69 26-3-75

ది. 16.12.69 నెం. యం. యస్. 958 రు గల ప్రభుత్వపు ఉత్తరువులో విజయవాడ పట్టణమునకు సెక్షను 14 యొక్క 1920 టవును ప్లానింగుయొక్క క్రింద మాస్టరు ప్లాను మంజూరు చేయబడినది. సదరు ఉత్తరువుననుసరించి యీ దిగువ తెలుపబడిన ప్రాంతములు సదరు మంజూరు కాబడిన మాస్టరు ప్లాను నందు చేర్చబడినది.

1. జక్కంపూడి
2. అంబాపురం
3. గుణదల
4. రామవరప్పాడు
5. ప్రసాదంపాడు.
6. కానూరు
7. ఎనికేపాడు.
8. ఎనమలకుదురు
9. తాడికదప.
10. పటమట
11. భవానీపురం.
12. గొల్లపూడి
13. పాయకాపురం
14. తాడేపల్లి
15. కుంచెనపల్లి.
16. ఉండవల్లి.

సదరు ప్రాంతములకు చెందిన వాస్తవ్య లెల్లరు తమచే నిర్మాణము చేయబడు మాతన కట్టడములు, ప్లాటుల విభజనకు సంబంధించిన మంజూరు దరఖాస్తులు, పరిక్రమలు స్థాపించుటకు సంబంధించిన లైసెన్సులు వగైరాలు కొరకు ఆయా ప్రాంతములకు సంబంధించిన పంచాయితీల ద్వారా గాని లేక నేరుగా గాని తప్పనిసరిగా విజయవాడ పురపాలక సంఘ కార్యనిర్వాహకోద్యోగి గారి అనుమతి పొందనిదే, సదరు కార్యక్రమములు చేపట్టరాదనియు అందులకు భిన్నముగా వ్యవహరించే యెడల, మంజూరు కాబడిన మాస్టరు ప్లానులోని నిబంధనల ననుసరించి చర్య గైకొనబడునని యిందు మూలముగా తెలియచర్చడమైనది.

పై నుదహరించబడిన విషయములు తాలూకు వివరములు, విజయవాడ పురపాలక సంఘ కార్యాలయములోని టవునుప్లానింగు ఆఫీసరు గారి ఆఫీసునుండి పురపాలక సంఘ కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) జి. పి. రావు,
కమిషనరు మరియుస్పెషల్ఆఫీసరు

ఏజంట్లు కావలెను

మా కార్పెట్లు, జెక్షిట్లుకు ఆర్డర్లుబుక్ చేయుటకు కమిషన్ ఏజంట్లు కావలెను. వ్రాయండి: Thiruvalar Textiles, Bhavani 638301

చిలకలూరిపేట పురపాలక సంఘము

నోటిఫికేషను

1920 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా చట్టము (ఆంధ్రప్రాంతం) 1920 వ సం. పు 12 వ సెక్షన్ లోని రూల్ 49 క్రింద ప్రకటించిన ప్రకటన.

ఈ దిగువ కనిపించే నోటిఫికేషను GO MS. No. 7 M. A తేది 4—1—75 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజెట్టులో ప్రకటించబడ్డది.

1920 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా చట్టం లోని 12 వ సెక్షను ప్రకారం ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు క్రింద ఉదహరించిన పురుషోత్తమ పట్నం ఉత్తరపు పైపు విస్తరణ సవివరణ పట్టణ ప్రణాళిక పథకము తయారు చేసి ప్రకటించి ప్రభుత్వమువారి మంజూరు కొరకు 31—3—1977 లోగా దాఖలు పరచవలసినదిగా ఆదేశించడమైనది.

పురుషోత్తమపట్నం ఉత్తరపు పైపు విస్తరణ సవివరణ పట్టణ ప్రణాళిక పథకము పొద్దులు:—

తూర్పు:— సర్వే నెం. 226 డొంక
దక్షిణము:— సర్వే నెం. 253 డొంక
పడమర:— సర్వే నెం. 318 డొంక&
సర్వే నెం. 260 డొంక భాగము
ఉత్తరము:— సర్వే నెంబరు 259, 209, 212 మరియు 213 యొక్క దక్షిణపు పొద్దులు.

పై పథకమునందు ఆమరియుండు పురుషోత్తమ పట్నం యొక్క సర్వే నెంబరు 254, 211, 255, 210, 258, 257 మరియు 256.

సవివరణ పట్టణ ప్రణాళికా పథకము యొక్క విస్తీర్ణము 81—37 యకరములు.

2. 1920 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతము) పట్టణ ప్రణాళికా చట్టములోని సెక్షను 17 ప్రకారము పథకములో చేర్చబడిన టువంటి విస్తీర్ణము గల స్థలములో పురపాలక సంఘము వారికి గాని లేక బాధ్యతగల అధికారికి గాని దరఖాస్తు చేసుకొని అనుమతి పొందనిదే ఏ వ్యక్తికి గాని స్థలముల విషయములో ఒడంబడికలు చేసుకొనడం గాని, కట్టడములు ప్రారంభించడము గాని మొదలగునవి చేయకూడదు.

3. 1920 సం.పు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) పట్టణ ప్రణాళికాచట్టం లోని సెక్షను 23 క్రింద పట్టణ ప్రణాళికా పథకము చేయుటవలన అందులోని అస్తులయొక్క యజమానులనుండి సం.నకు అభివృద్ధివంద (Betterment Contribution) సదరుపథకములోస్థిరపరచిన, విధించిన ధరప్రకారము కొన్ని సంవత్సరములపాటు వసూలు చేయుటకు పురపాలక సంఘము వారికి అధికారమున్నది. సెక్షను 14క్రింద వారు పథకము మంజూరు చేసి ప్రకటన ప్రచురించిన తరువాత నుండి సెక్షను 26 ఉపసెక్షను (1) క్రింద సదరు అభివృద్ధి వంద అస్తిపై మొదటి విధింపుగా ఉండునన్నీ, భూమి శిస్తు ప్రభుత్వము వారికి బాకీ యున్న, ముందుగా చెల్లించవలసినదనన్నీ మరియు సదరు విధించిన మొత్తము సాలు వందా ఆరు మాసములకొక సారి వాయిదాలుగా చెల్లించవలయును.

4 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) పట్టణ ప్రణాళికా నిబంధనలోని నిబంధన 65 క్రింద (1) 10 లేక 12 క్రింద ప్రకటన ప్రచురించిన తరువాత సదరు ప్రకటనలోని విస్తీర్ణములో ఆవరణములో, వ్యక్తి యొక్క పేరు మార్పు చెందినను, వ్యక్తి మార్పు చేయునది అట్లు మార్పు చేయుచూ దస్తావేజులు జరిగిన లేక రిజిస్టరు అయిన పక్షమున రిజిస్టరు అయిన తరువాత లేక దస్తావేజు అమలు జరుగక, మార్పు అనులు జరిగిన తరువాత మూడు మాసములలోపుగా పురపాలక సంఘ కమిషనరు గారికి సమాచారం తెలియజేయవలయును.

(2) సెక్షను 10 లేక 12 క్రింద ప్రకటన ప్రచురణ చేయబడిన తర్వాత సదరు ప్రకటనలోని విస్తీర్ణంలో ఏ స్థలం యొక్క యజమానులైనా చనిపోయిన యెడల సదరు స్థలము చనిపోయిన వ్యక్తి యొక్క పేరునుండి వారసత్వం క్రింద ఎవరికి మార్పు చెందినది చనిపోయిన ఒక సంవత్సరములోపల సదరు మార్పును వ్రాతమూలకంగా పురపాలక సంఘ కమిషనర్ గార్కి తెలియజేయవలయును.

(3) నిబంధన ప్రకారము పురపాలక సంఘ కమిషనర్‌గారు సూచించిన సమయాల సమాచారము తెలియజేయవలయును. తరువాత వ్యక్తిగాని లేక ఏ వ్యక్తికి పేరు మార్పు చెందినది అను విషయములగురించి పురపాలక సంఘ కమిషనరుగారు సదరు మార్పును సూచించు పత్రము సాక్ష్యము నిమిత్తము దాఖలు చేయువలసినది కోరిన యెడల సదరు వ్యక్తి దాఖలు చేయుటలో బాధ్యుడు మరియు,

(4) పై విధముగా మార్పు జరిపించిన వ్యక్తి పురపాలక సంఘ కమిషనర్ గార్కి సమాచారము తెలియచర్చు పర్యంతము లేక పురపాలక సంఘ పుస్తకములో సదరుమార్పు జరిగే వర్యంతము సదరు మార్పు అయిన స్థలము పై విధించబడిన అభివృద్ధి వందా కట్టు బాధ్యత కొనసాగును. అయితే ఈ నిబంధనకు మార్పు జరుగదు.

(ఎ) సదరు వందా చెల్లించు బాధ్యత మార్చుపొందిన వ్యక్తి మీద వుండును. లేక

(బి) సెక్షను 25 లోని ఉప సెక్షను(1) ప్రకారం సంఘ మునకు ముందు హక్కు అధికారము.

(సం) బి. శ్రీనాథరావు,
కమిషనరు మరియు స్పెషల్ఆఫీసరు
చిలకలూరిపేట మునిసిపాలిటి.

నేటి ప్రఖ్యాత వైద్యులలో ఒకరు

పళని డాక్టరు కాళివిత్తు R.M.P.

(Ind) V.V.C., A.M.I.H.

మా సంస్థానికి విచ్చేస్తున్నారు.

అన్నిరకముల పురుష వ్యాధులు, ఉబ్బసం, చర్మవ్యాధులు, పైల్సు, గ్యాస్ ట్రబుల్ మరియు అన్ని రకముల జబ్బులకు స్వయంగా చికిత్స చేస్తారు.

ఒక నెల దినములు చికిత్స కొరకు

పైల్సుకు పెట్టు	రు. 90—00
ఆస్తమా పెట్టు	రు. 34—00
చర్మవ్యాధులకు పెట్టు	రు. 31—00

మద్రాసు బ్రాంచి: నెం.45. సైదాపేట్ వీధి, మన్నడి (ఫోను : 21448)
మద్రాసు—1లోని మా గ్రూపు డాక్టర్లను ప్రతినెల 1 నుండి 7 వరకు కలిసి మందులు పొందవచ్చు.

ప్రతి నెల మా డాక్టర్లను దిగువ ప్రదేశములలో కలుసుకోవచ్చును.

నెల్లూరు :	6—5—75	శ్రీ కనకలాల్జీ జె. డి. పిడి ఉ: 9—00 నుండి సా: 4—00 వరకు
తిరుపతి :	7—5—75	హోటల్ భీమాస్, రైల్వే స్టేషను వద్ద ఉ: 9—00 నుండి మ. 12—00వరకు
చిత్తూరు :	7—5—75	ఎం. ఎస్.ఆర్. లాడ్జి, హైరోడ్ మ. 2—00 నుండి సా: 4—00.వరకు

N. B. సిద్ధ అవుషధాలు నెలలు తరబడి తీసుకోనవసరం లేదు.

PALANI SIDDHAR VAIDYASALAI,
Phone : 16, Palani-624601, Tamilnadu.

శ్రీరాఘవేంద్రస్వామి బృందావనము

బరఖత్పురా, హైదరాబాదు.

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద ఉదహరించిన పనికి సీలువేసిన టెండర్లు రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి ఎల్.ఎస్. కాంట్రాక్టు పద్ధతిమీద తేదీ 15—4—75 సా. 3 గం. వరకు పై దేవస్థానపు గౌరవ సలహా ఇంజనీరు గారిచే, పై స్థలమునందు తీసుకొనబడును (హావుసింగ్‌బోర్డ్ వెనుక).

పని పేరు	పనికి ఎస్టిమేటు చేయబడ్డ సొమ్ము	టెండరు పత్రము ఖరీదు	ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయు కాలము
ప్రాకారము, భోజనశాల, వంటశాల నిర్మాణము ప్లాన్‌ల ప్రకారము.	రు. 2,48,000	రూ. 15	రూ. 6,200	పనిచేయు నెలలు

టెండరు పత్రములు అదే రోజున సాయంత్రం 4 గంటలకు టెండరుదారులు లేక వారిచే నిర్దేశింపబడిన అధికారుల సమక్షములో తెరువబడును. ధరావతు సొమ్ము మేనేజరు, రాఘవేంద్ర స్వామి మఠము పేరు మీదుగా బాంక్ డ్రాఫ్టులు తీసికొని జమ చేయవలెను.

ఏ ఒక్క టెండరు లేక టెండర్లు యే కారణము లేకుండా తిరస్కరించు అధికారమును మఠమువారు కలిగి ఉన్నారు. టెండరు పత్రములకై దరఖాస్తులు క్రింది సంతకముదార్లకు తేదీ 8 -4 -75 మ. 12 గంటలకు ముందుగా చేరవలయును.

ఇతర్రా ఏ విధమైన సమాచారమునకు క్రింద సంతకముదారును పని జరుగు స్థలములో ఉ. 10 గంటల నుండి 12 గంటలలో కలిసి పొందవచ్చును.

బరకత్పురా,
హైదరాబాదు.

గౌరవ ఇంజనీరు
శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. 3-1975 Dt. 24-3-75

ఈ క్రింద వివరించిన పనులకు ఆయా పనికి యెదురుగా తెలుపబడిన తేదీనాడు సాయంత్రము 3 గంటలవరకు సీలువేసిన టెండరు! యీ క్రింది సంతకముదారుచే దాఖలు చేయగోరడమైనది.

అయిటము నెంబరు	పనిపేరు	సుమారు విలువ	ఎర్నెస్టు సొమ్ము	టెండరు అందుకొన బడు తేదీ
		రు.	రు.	
1.	దోర్నకల్ — విజయవాడ సెక్షన్. కొండపల్లి రైల్వే స్టేషన్‌వద్ద ధర్మల్ పవర్‌స్టేషనుకు కట్టడలచిన సైడింగ్‌కు సంబంధించి గట్టు యేర్పాటుకు మట్టి పని, బ్లాంకెటింగుపకు మరియు ప్యాకింగుపకు బి.ఆర్ నెం. 772/1X1.22 ఎంస్టాల్, వకు విస్తరింపుపనికి మొరము నప్పలు చేయుట.	218000	5450	29.4.75
2.	తెనాలి — గుంటూరు సెక్షన్. మద్రాసు — కలకత్తారోడ్‌మీద కె. ఎం. 20 -4 -5 (వైలు250—1) వద్ద గల రైల్వే వంతెన నిర్మాణము.	263000	6575	29.4.75
3.	దోర్నకల్ — విజయవాడ సెక్షన్. కొండపల్లి — ప్రస్తుతపు నెం. 144 లెవల్ క్రాసింగ్‌వకు బదులుగా కే. ఎం. 568 -8 -9 వద్దగల రోడ్ హావర్ బ్రిడ్జినిర్మాణము.	520000	13000	15.5.75
4.	నిడదవోలు — పరసపూరు సెక్షన్. నేషనల్ హైవే నెం. 5 — తణుకుబైపాస్ రోడ్ కి. మీ 139—2—3 (వైలు 355—5 -6) వద్ద రోడ్ హావర్‌బ్రిడ్జి నిర్మాణము.	230000	5750	15.5.75
5.	గుడివాడ — భీమవరం సెక్షన్. ఉప్పులేరు అభివృద్ధి పథకము — కి. మీ 86—2 -3 వద్ద బ్రా నెం. 149 ఆలపాడు మరియు ఆకివీడు స్టేషనుల మధ్య — వాల్ పింగ్ వీధ 4 -18.3 మీటర్ల గర్డర్లతో విస్తరణ.	700000	17500	31.5.75

టెండరు నిర్ణీత ఫారములో వుండవలెను. ఈ ఫారములకు యీ క్రింది సంతకముదారుని ఆఫీసు నుండి సెట్టు ఒకటికి రు. 10 వంతున చెల్లించి నెం. 1, 2 అయిటములకు తేదీ 26—4—75 నాడున్ను, నెం. 3 4 యిటములకు 13—5—75 నాటనున్నూ నెం. 5 వ అయిటములకు 29—5—75 నాడున్ను సాయంత్రము 3 గంటలలోగా స్వయముగా చెల్లించి పొందవచ్చ

గంటల పంచాంగం

శ్రీ ఆనంద సం. ఫాల్గుణ బహుళ దశమి 1975 ఏప్రెలు 6 ఆదివారం బహుళ దశమి ప. 11 –02, శ్రవణం వ. 1 –09, వర్జ్యం సా. 5 –39 ల 7 –27 కు.

1975 ఏప్రెలు 7 సోమవారం బహుళ ఏకాదశి వ. 1 –31, ధనిష్ఠ సా. 4 –09, వర్జ్యం రా. 12 –15 ల 2 –03 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మోపధిమల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ ఆనంద సం. ఫాల్గుణ బహుళ దశమి – ఆదివారం

రాష్ట్రపతి హెచ్చరిక

దేశంలో శాంతియుత వాతావరణాన్ని పరిరక్షించుకోవడం అత్యంత ఆవశ్యకమని, దౌర్జన్యకాండకు దారి తీయగల కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అసలే గడ్డుగా ఉన్న ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నమవడమే గాక, దేశ సుస్థిరతకు, సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడుతుందని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ మొన్న గవర్నర్ల సభలో చేసిన హెచ్చరిక గమనించదగ్గది. ప్రస్తుతం శాంతి వాతావరణానికి కలిగిన భంగపాటేమిటి, రాష్ట్రపతి భయపడుతున్నంతగా ప్రమాదకర పరిణామాలు సంభవమా అన్న విషయంలో ఏకాభిప్రాయం ఉండకపోవచ్చు. నిజానికి రాష్ట్ర గవర్నర్లు తమ తమ రాష్ట్రాలలో శాంతి భద్రతలకు వాటిల్లుతున్న చెలుపు గాని, రాజకీయ సుస్థిరతను దెబ్బతీయగల ప్రమాదం గానీ ఏమీ లేదనే అభిప్రాయపడుతున్నారు. కాని ఏ మార్పు లేకుండా మరి కొంత కాలం ఇలాగే కొనసాగితే సార్వభౌమాధికారానికైతం ముప్పు తెచ్చిపెట్టగల ప్రమాదకర పరిణామాలు సంభవమవడంలో సందేహం లేదు. ఈనాటి పరిస్థితిని జాగ్రత్తగా గమనించిన ఎవరికైనా అటువంటి లక్షణాలు అందులో నిహితమై ఉన్నట్లు స్పష్టంగా గోచరం కాగలదు.

దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తరువాత ప్రజాస్వామిక పంథాలో పంచవర్ష ప్రణాళికల ద్వారా శీఘ్రకాలంలో అభివృద్ధి సాధించాలని, ఆ అభివృద్ధితోపాటు సాంఘిక న్యాయాన్ని ప్రజలకు సమకూర్చాలని నిశ్చయించుకున్నాం. ఇప్పటికి 27 ఏళ్లు గడచినా రాష్ట్రపతి అన్నట్లు అభివృద్ధి, ఆ అభివృద్ధితోపాటు సాంఘిక న్యాయ సాధన క్రియాశూన్యమైన నినాదంగా మాత్రమే మిగిలిపోయింది. గరీబీహటావో కార్యక్రమాన్ని వాగ్దానం చేసినప్పటికీ దారిద్ర్యం తొలగిపోగల సూచన లేవీ కన్పించకపోగా ఇప్పటికింకా జనాభాలో 40 శాతం మంది కనీస ప్రాథమిక అవసరాలకైనా నోచుకోలేదు. 'ఖైదీలకు లభించేపాటి అయినా ప్రతి కుటుంబానికి అన్నవస్త్రాలు లభిస్తే చాలున'ని కొందరు వాపోవుతున్నారంటే దేశం ఏ స్థితిలో ఉన్నదో ఊహించవచ్చు. ఒక వైపు దారిద్ర్యం, నిరుద్యోగం, మరోవైపు ఉత్పత్తికి దోహదకారి వ్యయంతో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఇవి చాలవన్నట్లుగా సర్వ వ్యాపకమైన అవినీతి – ఇది ఈనాటి పరిస్థితి. జన జీవితాన్ని దుర్భరం చేయడానికి ఇంతకన్నా కావలసిందేమి? ఈ పరిస్థితిలో కొద్ది సంవత్సరాలలోనె దేశంలో ఆరాచకం ఏర్పడి, నియంతృత్వానికి దారి తీయవచ్చని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అంతటి వారు హెచ్చరిస్తున్నారం టే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఎటు వంటి అరాచకానికైనా ప్రజలలో ఏర్పడే తీవ్రమైన అసంతృప్తే మూలం. ఎవరు హింసాచర్యలు ప్రేరేపించినా లేక ప్రజలలో కొన్ని వర్గాలవారు అందుకు పాల్పడటం జరిగినా ఈ అసంతృప్తే. అన్నిటికి మూలం ఈ ఆర్థికమైన హెచ్చరిక గమనించదగ్గది. ప్రస్తుతం శాంతి వాతావరణానికి కలిగిన భంగపాటేమిటి, రాష్ట్రపతి భయపడుతున్నంతగా ప్రమాదకర పరిణామాలు సంభవమా అన్న విషయంలో ఏకాభిప్రాయం ఉండకపోవచ్చు. నిజానికి రాష్ట్ర గవర్నర్లు తమ తమ రాష్ట్రాలలో శాంతి భద్రతలకు వాటిల్లుతున్న చెలుపు గాని, రాజకీయ సుస్థిరతను దెబ్బతీయగల ప్రమాదం గానీ ఏమీ లేదనే అభిప్రాయపడుతున్నారు. కాని ఏ మార్పు లేకుండా మరి కొంత కాలం ఇలాగే కొనసాగితే సార్వభౌమాధికారానికైతం ముప్పు తెచ్చిపెట్టగల ప్రమాదకర పరిణామాలు సంభవమవడంలో సందేహం లేదు. ఈనాటి పరిస్థితిని జాగ్రత్తగా గమనించిన ఎవరికైనా అటువంటి లక్షణాలు అందులో నిహితమై ఉన్నట్లు స్పష్టంగా గోచరం కాగలదు.

దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తరువాత ప్రజాస్వామిక పంథాలో పంచవర్ష ప్రణాళికల ద్వారా శీఘ్రకాలంలో అభివృద్ధి సాధించాలని, ఆ అభివృద్ధితోపాటు సాంఘిక న్యాయాన్ని ప్రజలకు సమకూర్చాలని నిశ్చయించుకున్నాం. ఇప్పటికి 27 ఏళ్లు గడచినా రాష్ట్రపతి అన్నట్లు అభివృద్ధి, ఆ అభివృద్ధితోపాటు సాంఘిక న్యాయ సాధన క్రియాశూన్యమైన నినాదంగా మాత్రమే మిగిలిపోయింది. గరీబీహటావో కార్యక్రమాన్ని వాగ్దానం చేసినప్పటికీ దారిద్ర్యం తొలగిపోగల సూచన లేవీ కన్పించకపోగా ఇప్పటికింకా జనాభాలో 40 శాతం మంది కనీస ప్రాథమిక అవసరాలకైనా నోచుకోలేదు. 'ఖైదీలకు లభించేపాటి అయినా ప్రతి కుటుంబానికి అన్నవస్త్రాలు లభిస్తే చాలున'ని కొందరు వాపోవుతున్నారంటే దేశం ఏ స్థితిలో ఉన్నదో ఊహించవచ్చు. ఒక వైపు దారిద్ర్యం, నిరుద్యోగం, మరోవైపు ఉత్పత్తికి దోహదకారి వ్యయంతో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఇవి చాలవన్నట్లుగా సర్వ వ్యాపకమైన అవినీతి – ఇది ఈనాటి పరిస్థితి. జన జీవితాన్ని దుర్భరం చేయడానికి ఇంతకన్నా కావలసిందేమి? ఈ పరిస్థితిలో కొద్ది సంవత్సరాలలోనె దేశంలో ఆరాచకం ఏర్పడి, నియంతృత్వానికి దారి తీయవచ్చని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అంతటి వారు హెచ్చరిస్తున్నారం టే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఎటు వంటి అరాచకానికైనా ప్రజలలో ఏర్పడే తీవ్రమైన అసంతృప్తే మూలం. ఎవరు హింసాచర్యలు ప్రేరేపించినా లేక ప్రజలలో కొన్ని వర్గాలవారు అందుకు పాల్పడటం జరిగినా ఈ అసంతృప్తే. అన్నిటికి మూలం ఈ ఆర్థికమైన దుస్థితి. కనీసావసరాలైన గింజ, బట్ట కూడా అమరని స్థితిలో అది ప్రజాస్వామ్యమైనా, సోషలిజమైనా మరే ఇజమైనా ఒక్కటె. మన ఆర్థికవ్యవస్థ గురించి గాని, ప్రణాళికాబద్ధమైన పురోభివృద్ధి గురించి గాని ఎంత గొప్పగా చెప్పుకున్నా జీవితంలో అనుభవానికి వచ్చే ఫలితాలనుబట్టి వాటి ప్రశస్త్యాన్ని ప్రజలు నిర్ణయిస్తారు.

కనుక ఈనాటి పరిస్థితులలో గర్భితమై ఉన్న ప్రమాదాన్నిగురించి ప్రభుత్వానికి ఏ కాస్త గ్రహింపు కలిగినా, దౌర్జన్య చర్యలకు ప్రేరేపకులెవరు అన్న మీమాంస విరమించి, ఈ వాతావరణానికి మూలమైన అసలు సమస్య లెటువంటివి, వాటిని పరిష్కరించడానికి తక్షణం తీసుకోవలసిన చర్య లెటువంటివి అన్నదానిని గురించి ఆలోచించవలసి ఉంటుంది. ప్రభుత్వ కృషి ఫలితాలు జనజీవితంలో ప్రసరించగలిగినప్పుడు దేశానికి ఎవరివల్ల ఎటువంటి ప్రమాదం రాదు.

కేంద్రరాష్ట్రప్రభుత్వాలపై గవర్నర్లకినుక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: రాష్ట్రాలు – కేంద్రం మధ్య జరిగే వ్యవహారాలలో తమను ఖాతరు చేయడంలేదన్న భావాన్ని రాష్ట్రాల గవర్నర్లు అభిప్రాయపడ్డారు. తమను కూడా కాస్త రంగంలో వుండనివ్వాలని, కనీసం ముఖ్యమంత్రుల ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేటపుడునూ తమను సంప్రదించుతూ వుండాలని కోరారు.

గవర్నర్ల వార్షిక సమావేశం నిన్న ప్రారంభమయింది. 9 మంది గవర్నర్లు నిన్న హాజరైనారు. వారు రాష్ట్రపతి వెల్లడించిన భావాలను స్థూలంగా సమర్థించారు. అయితే ఆర్థిక రంగంలో పన్నులు, భారాలు పుంటుపున్న టికీ, రాష్ట్రాలలో రాజకీయ స్థిరత్వానికీ, శాంతి భద్రతలకు తీవ్రమయిన ప్రమాదం ఏమీ ఏర్పడలేదన్న ఆయన అభిప్రాయంతో మాత్రం ఏకీభవించలేకపోయారు.

కొందరు లేఖ పద్ధతి సంతృప్తికరంగా పనిచేయడం లేదని చెప్పారు. సేకరణ కార్యక్రమాన్ని న్యాయస్థానాలు తరచు ఇంజెంక్షన్లు ద్వారా అడ్డుకుంటున్నవని, కనుక వాటిని నిరోధించే చర్యలు అవసరమని విశదం చేశారు. విశ్వవిద్యాలయాల నిధుల మంజూరు సంఘం స్కేళ్లు, అధ్యాపకులకు ఎర్పింప జేయటంలో చాలా జాగ్రత్త వహించాలని, రాష్ట్రాల ఏలికలకు — ఉపాధ్యాయులకు మధ్య తరచు బాలాబాలా పరీక్షకు ఇది కారణమవుతోందని వాదించారు. కేవలం ఒక వర్గానికి ఇలా పెంచుతూపోవడం ప్రమాదకర పరిణామాన్ని సృష్టించగలదని, పెకంఖరీ, ఎలిమెంటరీ ఉపాధ్యాయులు, ఇంకా ఇతర ప్రభుత్వ సిబ్బందికూడా ఇలాగే కోరగలరని హెచ్చరించారు. ధరల పెరుగుదల, సరుకు కొరత మూలంగా సామాన్య ప్రజలకు కలుగుతున్న కష్టనష్టాలను గురించి వారు ప్రస్తావించారు. ముఖ్యంగా అహోరరంగంలో ప్రభుత్వ వంపిణీ వ్యవస్థను బాగా కట్టుదిట్టం గావించాల్సిన ఆవశ్యకత కలదని వివరించారు.

శాంతి, భద్రతల పరిస్థితిపై బీహారు గవర్నరు శ్రీ భండారే ఒక్కరే వేరే అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రంలో వ్యాపిస్తున్న నక్సలైట్ కార్యకలాపాలవల్ల, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్నటి చర్చలలో శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని ప్రస్తావించారు. దానిని తీవ్రంగా విమర్శించారు.

వారణాశి, ఏప్రిల్ 5: కాశీ విద్యాపీఠం ఉపాధ్యక్షులు డా. బి. వి. కేస్కర్ రాజీనామా చేసినట్లు ఇక్కడి అధికార వర్గాలు నేడు వెల్లడించాయి.

మాడూరిసమస్య

ఎదులాబాద్ నల్లా సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరిలో 5 సం.ల క్రితం భూమిలో నల్లాపైపులు వేసారు. కాని యింతవరకు నల్లాలు లేవు.

సి.హెచ్. నరసింహ్మ, 9తరగతి. జడ్పిసి. హైస్కూలు, ఎదులాబాద్, హైదరాబాద్ జిల్లా.

పెట్రోలు ధరల సమస్య-ఒక పరిశీలన-2

(మొదటి వ్యాసం 3–వ తేది పత్రికలో ప్రచురితమైంది.)

రెండవ యుద్ధం మొదలయ్యే నాటికి మధ్య ప్రాచ్యంలో త్రవ్వబడిన ముడి నూనెలో సగం పైగా యూరపు దేశంలోని కర్మాగారాలలో శుద్ధి చేయబడుతుండేది. రెండవ యుద్ధంలో ఆ కర్మాగారాలన్నీ బాంబులదాడికి నేలమట్టమైపోయాయి. యూరపు ఆర్థిక వ్యవస్థల పునరుద్ధరణకు అమెరికా అందజేసిన సహాయం నూనె కర్మాగారాలకు వర్తించలేదు. సూర్యల్ ప్లాన్‌లోని యీ విధానం వలన అమెరికన్ ట్రైడ్‌టు కంపెనీలు కొన్ని తమంతట తాము ముందుకు వచ్చి యూరపులో నూనె కర్మాగారాలు నెలకొల్పాయి. యుద్ధానంతర పెట్రోలియం పరిశ్రమమీద అమెరికా అధికారం మరింత గట్టిపడింది.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మధ్య ప్రాచ్య దేశాలు తమ నూనెవనరులు పశ్చిమ దేశాలకు ఎంత అవసరమో గమనించాయి. 1951 లో యిరాన్ ఆంగ్లో యిరానియన్ ఆయిల్ కంపెనీని జాతీయం చేసింది. దీనితో మార్షల్ ప్లాన్ పథకాలకూ, యూరపులో విస్తరించిన నాటో సేవలకుసరాలకూదెబ్బతగిలింది. క్రమంగా మిగిలిన దేశాలు కూడా నూనె గనులమీద తమ ఆధిపత్యాన్ని స్థాపించుకోవడానికిపూనుకున్నాయి. ఆరవ జాతీయవాదం యింధుకు దోహదం చేసింది. అయితే, తమ ఆర్థికాభివృద్ధి పథకాలకు విదేశ మారకం కావల్సి వున్నది. పరిశీలకుల అభిప్రాయాలు బహుత్రరంగా రూపొందాయి 1949,1956 1967 లలో జరిగిన మూడు యుద్ధాలలో అరబ్ ప్రపంచాన్ని కోల్పోయింది. ఈ రెండు కారణాల దృష్ట్యా అరబ్‌దేశాలు పశ్చిమ దేశాలను దూరం పెట్టుకునే విధానాలు పూర్తిగా కొనసాగించలేక పోయాయి. సరోవైపు పశ్చిమ పారిశ్రామికవేత్తలు అరబ్ ప్రాంతంలో తమపెట్టుబడిని విస్తరింప చేయడానికి జంకుతున్నారు. ఇందుకు మొదటి కారణం రాజకీయమైన అనిశ్చిత పరిస్థితి. రెండవది, ఆ దేశాలలో రోడ్లు, రైళ్లు వంటి రవాణా సౌకర్యాలు, వార్తా సౌకర్యాలు, గృహవసతులు లేకపోవడం. క్రొత్త నూనెగనులు కనుగొనే అవకాశాలు కూడా సన్నగిలి పోతున్నట్లు శాస్త్రజ్ఞులు భావించారు. ఈ పరిస్థితులన్నీ నూనె ఉత్పత్తి ఉన్న స్థాయిలోనే నిలిచిపోయింది. 1973లో జరిగిన అరబ్ –ఇజ్రాయిలు యుద్ధంలో మొదటిసారిగా అరబ్బులు ఇజ్రాయిలు మీద కొంతవరకు దెబ్బతీసి రాజకీయాకంగానూ సైనికంగానూ తమ ప్రతిష్ఠను పెంచుకున్నారు. నూతనశక్తిని సంతరించుకున్నారు. తమ వనరులను సంగా వినియోగించుకుని, అరబ్ దేశాలు ఆర్థికంగాను సైనికంగాను బలపడటానికి నిశ్చయించుకున్నాయి. ముడిచమురు ఇందుకు ప్రధాన సాధనంగా ఉపకరించింది. అప్పటి లిబియా అధ్యక్షుడైన కర్నల్ గడ్ఫీ మొట్టమొదటగా ముడిచమురు ధరలు పెంచాలని వాదించాడు. రెండు నెలలోపల అరబ్బుల ధరలను పదిరెట్లు పైగా పెంచివేశారు. ఈ ధరల పెరుగుదలతో, నూనెనిండా అధికంగా ఆదాయపడిన పారిశ్రామిక దేశాలకు, విదేశ మారకద్రవ్య కొరతతో కూడిన యిబ్బందులతో సతమతమవుతున్న మొక్క ఇడిన దేశాల ఆర్థిక వ్యవస్థలు కూడా తలక్రిందులయి పోతున్నాయి. స్వంతంగా విస్తారమైన నూనె వనరులు కల్గిన అమెరికాకు కొంత దిగుమతుల యిబ్బంది కలిగి వుండవచ్చును. కాని అరబ్‌ల నూనె మీద ఆధారపడిన పశ్చిమ యూరపు దేశాలు, ఆసియా ఆఫ్రికా ఖండదేశాలు పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారయింది. ఇక్కడ మొదలయ్యే ప్రశ్న ఏమిటంటే – యీ ధరల పెరుగుదల ఎంతవరకూ సమంజసం. దానివలన దుష్ప్రభావాలను అరికట్టడానికి మనం ఏమిచెయ్యాలి ?

(ఇంకావుంది)

విష్ణుభట్ల శ్రీరామచంద్ర

హేతువాదులు అభినందనీయులే

ఆర్యా, 23—3—75వ దినపత్రికలో "హేతువాదుల సభ" శ్రీ కె. వి.డి. ప్రసాద్‌గారి లేఖ చదివాక ఈ లేఖను వ్రాయకుండా ఉండలేకపోతున్నాను. 'మంచి'గా పేరు ఎలాగూ సంపాదించలేక ఏదోవిధంగా ప్రజల్లో పేరు తెచ్చుకుందామనేది హేతువాదుల భావన అని అర్థం చేసారు. కాని ఇది సత్యదూరమైనది, నాస్తవ విరుద్ధం. హేతువాద దృక్పథంపట్ల యేమాత్రం అవగాహనలేని ప్రసాద్‌వంటివారు ఆ విధంగా ఆపోహపడడంలో వింత లేదు. ప్రజలలో ఉన్న మానసిక మవుద్యాన్ని తొలగించి, వారిలో శాస్త్రీయ భావాలు వెదజల్లడమే ఈ హేతువాద సభల ప్రధానోద్దేశ్యము. నేటి రోపిడి మృత్యువుతో కొందరు బాబాలు అమ్మల, పీఠిక, తాడిత ప్రజల్లోని నవద్యాన్ని మానసిక బానిసత్వాన్ని ఆసరాగా తీసుకొని వారిని సరుపుచేసుకు గురిజేస్తున్నారు. భారి మహేంద్రజాలంతో, ఎవో జైపుణ్యంతో దోపిడి జేస్తున్నారు. కొందరు ధనిక స్వాములు తమ స్వప్రయోజనాల దృష్ట్యా ఈ బాబాల మహత్యాలను పబిగట్టుకు ప్రచారం జేస్తున్నారు. మానవ మేధస్సునే చెదపురుగుల్లా గుల్లజేసే ఈ బాబాల బండారాన్ని బట్టబయలుజేసి వారిలోని మోసాన్ని వెలికితీసి ప్రజలకు వారిని ఆసహ్యించుకునేలా జేసి మానవ మేధస్సులను వికసింపజేసి తద్వారా అభ్యుదయాన్ని కాంక్షించడమే ఈ హేతువాద సభల ప్రధానోద్దేశ్యంగా గుర్తిస్తే మంచిది. బాబాలను నమ్మేవారి కన్నా ఈ హేతువాదులు తెలివైనవారా అని ప్రశ్నిస్తున్నారు. తాడులు, తాయిత్తులు మంత్రాలు ప్రయోగాలు అంటూ నమ్మే ఏ మాత్రం మానసిక పరిణతి చెందని బి.ఎల్,ఎం.ఎల కన్నా, మానసికబానిసత్వాన్ని ప్రోత్సహించే వారికన్నా ఈ హేతువాదు లెప్పుడూ గొప్పవారే. అభిజ్ఞులే. అభినందనీయులే.

తోట సర్వేశ్వరరావు, మారుతీటాకీసు వద్ద, భీమవరం.

ప్రాంతీయతత్త్వం

ఆర్యా, సర్దార్ గౌతు లచ్చన్నగారు ఈనాడు ప్రాంతీయతత్త్వం ఎక్కువయిందని, శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఉద్యమం ద్వారా ఆంధ్రులకు న్యాయం జరిగితీరుతుందని ప్రత్యేక ఆంధ్ర ఏర్పడనిచో ఆంధ్రలో అభివృద్ధి జరగదని బందరు కోపీరు సెంటరులో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారన్న వార్త 24.3.75తే. ఆంధ్రపత్రికలో చదివి చాలా విచారించాను.

హైదరాబాద్ తెలంగాణా ఆంధ్ర ప్రాంతం వేదాలు ఉన్నట్లుగా చెప్పారు. అని ఎప్పుడూ వుండేవే. ఆ మాటకొస్తే, ఒకే తల్లిగన్న అన్నదమ్ములు, అక్కచెల్లెండ్లు కలహపడి కట్టుకున్న భార్యాభర్తల్లో కూడా ఎక్కువ శాతము అటువంటి వేదాభిప్రాయాలు లేకపోవు లేదు.

అయినప్పటికీ సమయ మొచ్చినప్పుడు ఆంటే కష్టమొచ్చినప్పుడో సుఖమొచ్చినప్పుడో శుభ కార్యము జరిగినప్పుడో ఒకర్నొకరు ఆదుకోవడములేదా ? అలాగే అందరూ కలసికట్టుగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి సాటువడాలి గాని చిన్నాభిన్నం చేయుటానికి సమకూరడము వదవలో వున్నవారి మీద కత్తి కట్టడమే అన్న ప్రయోజనమేమి ?

కావున ఉద్యమాలు పేరులో అస్తి నష్టము, ప్రాణనష్టము, విద్యార్థులకు అమూల్యమైన విద్యాకాలాన్ని నష్టపోకుండా ప్రస్తుత ధరలకే తట్టుకోలేని, మధ్య పేద తరగతి ప్రజల కష్టాలు చెప్పు పెరగకుండా అధిక ధరలు ప్రోత్సహించునట్లు కాకుండా శాంతియుతంగా ప్రజల్లోకెళ్లి ప్రస్తుత దేశ పరిస్థితిని సచ్చ చెప్పాలేగాని విద్యార్థులను రెచ్చగొట్ట లేనిపని కష్టాలకునష్టాలకు గురికాకుండా చేయవలసినదిగా శ్రీ లచ్చన్నగారికి పత్రికాముఖంగా విజ్ఞప్తి చేయుచున్నాను !

డా. గొర్తి శంకరనారాయణరావు, డిగువెడ, కృష్ణాజిల్లా.

వస్తువుల కల్తీ

ఆర్యా, మంచి వస్తువులను, కంట్రోలు వస్తువులను నిర్ణీత ధరలకు ప్రజలకు (వాడకందారులకు) అందించటం కోసం ప్రభుత్వమువారు చౌక డిపోలను ఏర్పాటు చేశారు. ఈ చౌక డిపోలకు చాలా వరకు పర్మిట్ల ద్వారా వస్తువులను గవర్నమెంటు వారు యిస్తూ వుంటారు చలామణికు చౌక డిపోల వరికి భారత ప్రభుత్వ యాజమాన్యమున నిర్వహించుచున్న "పుడ్డ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" వారు అపోర వస్తువులను పర్మిట్లపై యిస్తూ వుంటారు.

ఇటీవల మహారాష్ట్రలోని పాడిపోల వారికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు సప్లయి చేసిన బోరుమలలో కొద్ది శాతము ఇసుము కల్తీ కలిసినట్లుగా మహారాష్ట్ర గవర్నమెంటువారు పేపరు ప్రకటన చేశారు. చౌక డిపోల వారికి ఇచ్చిన సరుకు వ్యాల్‌లో "మీకు పంపిన సరుకు కల్తీ జరిగినది" కాబట్టి మీరు ప్రజలకు అమ్మేముందుగా కల్తీ విషయమును ప్రతి బక్కరికి తెలిపి క్రయము చేసికొనిన తరువాతనే అమ్మవలసినదిగా చెప్పవలసినదిగాను ఇదే విషయమును బోర్డులపై వ్రాయవలసినదిగాకూడా కోరిరి.

కంచె చేనుమేసినట్టున్న సామెత మాదిరిగా ప్రజలకు మంచి సరుకులను అందించవలసిన బాధ్యత చౌక డిపోలకు అప్పగించి, వారికి మాత్రము కల్తీ వస్తువులను సరఫరా చేయుట చాలా విచారింపదగ్గ విషయము.

ఇకముందైనా మహారాష్ట్రమువారు కనీసం పుడ్డ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు సప్లయి చేసే అన్ని వస్తువులు నాణ్యమైనవి గా ఉండేటట్లు ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుచున్నాము.

ఘంటూరు మురళీకృష్ణ, మూర్తి, సేవేజరు, గుంటూరు కిరాణా రిటెయిలు వర్తకుల్లు అసోసియేషన్, గుంటూరు—3.

'సెక్స్ స్పెషలిస్టులు'

ఆర్యా, తి 21—3—75వ శ్రీకృష్ణం సెట్టి హాస్కరావుగారి లేఖను "ఆంధ్రపత్రిక"లో చదివాను. వారు, డా. పి.వి. కె. రావ్‌గారికి సమాధానం తెలుపుతూ "ఆకాశవాణిలో 8—2—75వ ప్రసారం చేయబడిన ప్రసంగం నిజనివారిని విసవన్నా మనటం తమాషాగా ఉంది.

